ప్రజాశక్తి

బుధవారం 22 ఫిబ్రవరి 2023 — 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గన్నవరంలో కొనసాగుతున్న

ఉద్రిక్తత

- పోలీసుల పహారా
- పట్టాభి సహా 11 మందిపై కేసులు
- కోర్టులో హాజరు, రిమాండ్
- పట్టాభి ఇంటి వద్ద టిడిపి శ్రేణుల నిరసన, ఉద్రిక్తత
- దాడిపై సిపిఎం, సిపిఐ ఖండన
- కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ
- టిడిపి నేతల అరెస్టు, గృహ నిర్బంధం

గన్నవరం పోలీసుస్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొన్న దృశ్యం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, గన్నవరం, విజయవాడ అర్బన్

పోలీసుల పహారాలో గన్నవరం ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. సోమవారం టిడిపి కార్యాలయంపై ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్ అనుచరుల దాడి, తదనంతర పరిణామాల నేపథ్యంలో గన్నవరంలో ఇంకా ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసులు గన్నవరంలో 144 సెక్షన్ విధించారు. 30 యాక్ట్ అమలులో ఉన్నట్లు ప్రకటించారు. సిఆర్‌పిఎఫ్ బలగాలను దించి అప్రమత్తం చేశారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ టిడిపి అధికార ప్రతినిధి పట్టాభితోపాటు 11 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. గన్నవరం పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చిన వారిని అనంతరం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ విషయం తెలుసుకుని టిడిపి శ్రేణులు పెద్దఎత్తున గన్నవరం స్టేషన్‌కు చేరుకున్నాయి. తమ కార్యాలయంపై దాడి నేపథ్యంలో టిడిపి 'చలో గన్నవరం'కు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. కొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. మరోవైపు పట్టాభి ఇంటి వద్ద కూడా ఉద్రిక్తత చోటుచేసుకుంది. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి పట్టాభి కుటుంబ సభ్యులను పరామిర్శంచారు.

పట్టాభిని కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

పట్టాభి ఇంటిపైకి ఎక్కి నిరసన తెలుపుతున్న టిడిపి కార్యకర్తలు

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణాజిల్లా ఎస్‌పి పి.జాషువా హెచ్చరించారు. గన్నవరం సంఘటనపై ఆయన మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేస్తూ టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో మంగళవారం టిడిపి పిలుపునిచ్చిన 'చలో గన్నవరం' కార్యక్రమానికి అనుమతి ఇవ్వలేదన్నారు. టిడిపి నాయకుడు పట్టాభి...విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడికి ప్రేరేపించారని పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంగా వ్యాఖ్యలు చేయడం వల్ల శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. విధులు నిర్వహిస్తున్న గన్నవరం సిఐ కనకారావు తలకు బలమైన గాయమైందని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంపై దాడికి సంబంధించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నామని తెలిపారు. సుమోటోగా రైటింగ్, నాన్ బైలబుల్ కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గన్నవరం పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాల్లో సెక్షన్ 144 సిఆర్‌పిసి, 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నాయని తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఏ విధమైన సభలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. గన్నవరం పరిసర ప్రాంతాలకు ఎవరూ రాకుండా చెక్ పోస్టు, పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలీసులపై దాడి అనైతిక చర్య : పోలీసు అధికారుల సంఘం

పోలీసులపై టిడిపి నాయకుల దాడి అనైతిక చర్య అని, పార్టీలకు అతీతంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి మస్తాన్ ఖాన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో పోలీసులే కీలకమన్నారు. గన్నవరంలో తీవ్రంగా గాయపడి విజయవాడలోని క్యాపిటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిఐ కనకారావును ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం పరామర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరంలో టిడిపి నాయకుల అరాచకపర్వానికి సీఐ కనకారావు గాయాల పాలయ్యారని తెలిపారు. ఎప్పుడు పార్టీలకు అతీతంగా ప్రజా సేవే ముఖ్యమంటూ పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, కష్ణా జిల్లా అధ్యక్షుడు జైపాల్, కష్ణాజిల్లా జాయింట్ సెక్రెటరీ బెనర్జీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకుని పూజలు చేస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు

దుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్

విజయవాడ కనక దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కేసరి నాగమణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, సహాయ కార్య నిర్వహణాధికారి ఎన్. రమేష్ పాల్గొన్నారు.

రియల్ భూమ్ ఢమాల్

రాజధాని విశాఖకు తరలింపు ప్రకటనలే కారణం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

రాజధాని మార్పు ప్రకట మరో సారి విజయవాడ రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదిపేస్తోంది. గత కొన్ని రోజులుగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. విజయవాడలో రియల్ ఎస్టేట్ రంగం రికవరీ బాటలో నడుస్తున్న తరుణంలో రాజధానిని విశాఖపట్నానికి మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. లాభాల మాట అటుంచితే అసలైనా వస్తుందా ఆనే ఆలోచనలలో పడ్డారు. రియల్ రంగంలో భారిగా ఎత్తున పెట్టుబడులు పెట్టిన వ్యాపారస్తులు అవి తిరిగి వస్తాయో లేదోనని తలలు పట్టుకుంటున్నారు. మరో వైపు నగర శివార్లలో అభివద్ధి చెందుతున్న వెంచర్లపై భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టిన రియల్టర్లు రాజధాని మార్పు ప్రకటనతో ఒక్క సారిగా సందిగ్ధంలో పడ్డారు. ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదన, అమరావతిని పరిపాలనా రాజధానిగా కొనసాగించడంపై అనిశ్చితి నెలకొనడంతో 2019 నుంచి ఈ రంగం పెద్ద ఎత్తున కష్టాలను ఎదుర్కొంటోంది. రాష్ట్రం విభజన అనంతరం 2014 నుంచి 2019 వరకు బూమ్ విపరీతంగా పెరిగింది. స్థలాలతో పాటు ఫ్లాట్ల రేట్లు చాలా పెరిగి పోయాయి. అయితే 2019 అనంతరం ఆ బూమ్ ఒక్క సారిగా పడి పోయింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుదేలైంది. అప్పటి వరకు ఫుల్ డిమాండ్‌లో నడిచిన మధ్య తరహా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలోని వందలాది ఫ్లాట్‌లు ఖాళీగా ఉండిపోయాయి. అంతేకాకుండా నిర్మాణంలో ఉన్న ప్రధాన మౌలిక సదుపాయాల అభివద్ధి ప్రాజెక్టులు మధ్యలో నిలిచిపోయాయి. అయితే అమరావతి రైతులు చేపట్టిన నిరసనలు, పాదయాత్రలు రియల్ ఎస్టేట్ రంగాన్ని కాస్తా ఊరట కలిగించాయి. ఈ నేపథ్యంలో అమరావతిని రాజధానిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ రంగానికి కొత్త ఊపునిచ్చింది. రియలర్టుల జవ సత్వాలు పుంజుకున్నాయి. రియల్టర్లు విజయవాడ నగర శివార్లల గుండా ప్రయాణించే జాతీయరహదారుల(ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్ -65)కి అనుసంధానించబడిన ఇతర ప్రాంతాలపై దష్టి సారించారు. అనేక రియల్ ఎస్టేట్ కంపెనీలు ప్రీమియం విల్లాలు, ఫ్లాట్లతో పాటుగా హౌసింగ్ లేఅవుట్ల నిర్మాణంతో సహా శర వేగంగా తమ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతే వేగంగా స్పందన కూడా లభించింది. ఈ ప్రాజెక్టులకు కొనుగోలు, ప్రజలు దారుల నుంచి మంచి సానుకూల స్పందన లభించింది. హైదరాబాద్, వైజాగ్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టారు. ఫ్లాట్‌లను బుక్ చేసుకోవడంపై పెద్ద ఎత్తున ఆసక్తిని కనబరచారు. అందుకు అవసరమైన టోకెన్ అడ్వాన్స్‌ను ఇచ్చేందుకు కూడా ముందుకొచ్చారు. అయితే రాజధానిపై తాజాగా ప్రభుత్వం చేసిన ప్రకటనతో కొనుగోలు దారులు ఒక్క సారిగా అయోమయానికి లోనయ్యారు. టోకెన్ అడ్వాన్స్ ఇచ్చిన కొనుగోలుదారులు తమ బుకింగ్‌లను రద్దు చేసుకుంటున్నారు. అంతేకాకుండా తాము చెల్లించిన అడ్వాన్స్ మొత్తాన్ని రీఫండ్ చేయాల్సిందిగా ప్రమోటర్లపై ఒత్తిడి చేస్తున్నారు. దీంతో రియల్ భవిష్యత్తు అస్తవ్యస్తంగా మారి పోయింది. వెంచర్లను అభివద్ధి చేయడానికి భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టారు. భారీ మొత్తాల్లో వెచ్చించి ఏపిసిఆర్‌డిఎ నుండి అనుమతులు కూడా పొందారు. ప్రభుత్వ ప్రకటనతో దివాళా తీసే పరిస్థితులు నెలకొన్నాయి.

లాటరీ టికెట్ల విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి కంచికచర్ల: కంచికచర్లలో అమాయకులకు మాయమాటలు చెబుతూ నిషేధిత లాటరీ టికెట్ల విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నందిగామ ఏసిపి జి నాగేశ్వర్ నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి, కేసు వివరాలను వివరించారు. కంచికచర్ల గ్రంధాలయం వద్ద లాటరీ టికెట్లు అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు యస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు ప్రభుత్వం నిషేధించిన లాటరి టికెట్లను విజయవాడకు చెందిన దీపక్ అను వ్యక్తి వద్ద కొనుగోలు చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు తేలిందన్నారు. షేక్ జాన్ భాష, నగిరి కంటి ఏసోబు, గోసిపాత సీతారాములు, షేక్ బాబావాలి, మీసాల సర్వేశ్వరరావు అనే వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని , వారి వద్ద నుండి 1200 రూపాయల నగదు, 2 సెల్‌ఫోన్‌లు, లాటరీ రిజల్ట్ పేపర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. దీపక్, వంగపండు శ్రీనివాసరావు, అరుణ, రాగవరపు వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్, జల్లి ఏసు, దేవి రెడ్డి విగ్నేశ్వర రావు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, రూ.25 వేల నగదు వితరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: సైనికుల సంక్షేమానికి చేయూతను అందించడం అభినందనీయమని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారిణి సర్జన్

లెఫ్టినెంట్ కమాండర్ కళ్యాణ వీణ. కె (రిటైర్డ్) ఎంబీబీఎస్ అన్నారు. వాయుసేన స్థావరాలలో పని చేసిన వారంట్ ఆఫీసర్ లింగమనేని ఈశ్వరరావు జ్ఞాపకార్థం ఈశ్వరరావు కుమారుడు సెవెన్ సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత లింగమనేని మారుతీశంకర్ జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయానికి కంప్యూటర్, రూ.25 వేల నగదు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎన్‌వివి ప్రసాద్, జేవీఎం రావు, టి. రాంబాబు, వీరమంచినేని సాయిప్రసాద్ పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో

మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ పతాకంతో రంగు రంగుల బెలూన్‌లు చేత పట్టుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లాహోరి హనుమంతు అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** బళ్లారి రాఘవా కళా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నందిగామ గాంధీ సెంటర్లో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బళ్ళారి రాఘవా కళా సమితి అధ్యక్షులు బొబ్బిళ్ళపాటి గోపాల కష్ణ సాయి ఆధ్వర్యంలో కళాకారులు గేయాలు, బుర్ర కథలు ఆలపించటంతో మంచి స్పందన లభించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తులసిరెడ్డిని సన్మానించి సత్కరించారు.

రేపు రూరల్ మండల సమావేశం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండల పరిషత్ సమావేశం ఈ నెల 23వ తేదీన జరగనుంది. ఎంపిపి చెన్ను ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో శాఖల వారిగా సమీక్ష, జక్కంపూడి, పైడూరుపాడు, రామవరప్పాడు గ్రామాల్లో రూ.19.40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులపై సభ్యులతో చర్చించనున్నట్లు ఎంపిడిఓ భార్గవి చెప్పారు. ఈ సమావేశానికి సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రజ్ఞావికాస పరీక్ష విజయవంతం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాసం పరీక్ష మంగళవారం విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ వీర్రాజు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కె.బాలుతో కలిసి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం రెడ్డిగూడెం గీతాంజలి హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగాపురం కస్తూరిబా గాంధీ పాఠశాల, బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ పరీక్షలను నిర్వహించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ పరీక్షలను రాసేందుకు విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విజయరాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌తో పాటు, 8 కేంద్రాల్లో ప్రజ్ఞ వికాసం మోడల్ పరీక్ష నిర్వహించారు. 600 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపీనాయక్, నాయకులు జాహిదా, బాష, మాధవ్ పాల్గొన్నారు.

సాగునీరు, విద్యుత్ సమస్యలపై ఏకరవు

ప్రజాశక్తి-తిరువూరు: సాగునీరు, విద్యుత్ సమస్యలపై మంగళవారం ఎంపిపి గద్దల భారతి అధ్యక్షతన జరిగిన తిరువూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఏకరవు పెట్టారు. గ్రామాల్లో విద్యుత్ లైన్లు సరిగా లేవని, కొత్త లైన్లు వేయమని చెప్పినా స్పందనలేదని కొమ్మిరెడ్డిపల్లి సర్పంచ్ బంకా వెంకటేశ్వర్లు ఆరోపించారు. సాగర్ జలాలు కాకర్ల, చింతలపాడు మేజర్లకు రావడంలేదని జెడ్పిటిసి యరమల రామచంద్రారెడ్డితో పాటు వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌పి ఏఈ శ్రీలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణా అధికారులతో ఇటీవల మాట్లాడి తిరువూరు మండలానికి 1500 టిఎంసి లు విడుదల చేయమని కోరామని, 500కు మించి ఇవ్వడంలేదని తెలిపారు. కొమ్మిరెడ్డిపల్లిలో ఒక పిల్లోడున్న అంగన్వాడీ కేంద్రం సుందరంగా ఉంటే 30 మంది పిల్లలు ఉన్న అంగన్వాడీ కేంద్రం అద్దె ఇంటిలో సౌకర్యాలు లేక ఆలమట్టిస్తుందని, గత

సమావేశంలో ఈవిషయం సిడిపిఓకి చెబితే మంచి ఇల్లు అద్దెకు తీసుకుంటామని చెప్పారని, కానీ నేటికీ అమలుకు నోచుకోలేదని సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ గ్రామాల్లో ప్రజల ఇళ్లకు కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం రూ.1.20 కోట్లు మంజూరు చేసిందని, టెండర్ కూడా పూర్తయిందని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపిడిఓ ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ టైర్ పేలి కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి-భవానీపురం: గొల్లపూడిలో విషాదం చోటుచేసుకుంది. ఓ ట్రాక్టర్ టైర్‌కు గాలి పెడుతుండగా టైర్ పేలిపోయి కార్మికుడు అక్కడి కక్కడే దుర్మరణం పాలైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన మహ్మద్ అన్వర్ (45) గొల్లపూడి ఆంజేయస్వామి గుడి సమీపంలో పంచర్లు వేసే షాపులో సుమారు ఆరు నెలలుగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ టైర్‌కు గాలి కొట్టించుకునేందుకు వచ్చాడు. గాలి ఒత్తిడి పెరిగి టైర్ ఒక్కసారిగా పేలిపోవటంతో అన్వర్ అక్కడికక్కడే మృతి చెందగా, చెయి భాగంగా కొంత దూరంలో ఎగిరిపడింది. స్థానికులు భారీ శబ్దానికి పరుగులు తీశారు. షాపు ఓనర్ షేక్ ఇమామ్ అన్వర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గొల్లపూడి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న భవానీపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుమారుడు మహ్మద్ హాఫీజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అన్వర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్య సమాజహితం కావాలి : చాగంటి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు తాము నేర్చుకున్న విద్య సమాజహితమైనప్పుడే వారు సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారని ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో 'విద్య నైతిక విలువలు' అంశంపై చాగంటి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే మానవునికి ఘనకీర్తి లభిస్తుందన్నారు. సరస్వతీ కటాక్షం ఉన్న వారు సమాజంలో రాణిస్తారని, వారికి లక్ష్మీకటాక్షం సైతం లభిస్తుందన్నారు. విద్య మానవునిలో కొత్త శక్తిని కలిగించి చెడును పారద్రోలే స్థైర్యాన్ని అందిస్తుందన్నారు. అయితే విద్యను సమాజహితానికి కాకుండా చెడు కోసం వినియోగిస్తే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు తలెత్తుతాయన్నారు. విద్య లేని ప్రమాదకరశక్తి కన్నా విద్యావంతుడైన వ్యక్తి చేసే చెడు వలన సమాజానికి అధికంగా నష్టం కలుగుతుందన్నారు. విద్యావంతుడు క్రమశిక్షణతో, విలువలతో ముందుకు సాగితే అద్భుతమైన కీర్తిని సొంతం చేసుకోగలరన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రి, అబ్దుల్‌కలామ్, అబ్రహాంలింకన్ వంటిమహనీయుల జీవితాలను వివరించే గ్రంథాలను విద్యార్థులు పఠనం చేయాలన్నారు. అటుపోట్లు ఎదురైనప్పుడు సడలిపోకుండా, ధైర్యంతో అడుగులు వేస్తే మంచి

విజయాలను సొంతం చేసుకోగలరన్నారు. పుస్తకాలు ఆ ధైర్యాన్ని అందిస్తాయన్నారు. తాను విద్యార్థిగా కొన్ని దశాబ్దాల క్రితం కేబీఎన్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు హాజరై బంగారు పతకాన్ని సాధించానని గుర్తు చేసుకున్నారు. అదే వేదికపై నేడు ప్రవచనాన్ని చెప్పటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా గౌరవాతిథిగా హాజరైన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లిశ్రీనివాసరావు చాగంటి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన కర్నాటి

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వ స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు మరియు విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివద్ధికి కషి చేయాలని రాంబాబుకి సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం: కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11-కె.వి. కామకోటినగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గం.ల వరకు జోజినగర్, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు, లేబర్ కాలనీ, కె.సి.పబ్లిక్ స్కూల్ రోడ్, టి.వి.కష్ణారావు వీధి, ఆర్.కె. పబ్లిక్ స్కూల్ రోడ్, మానవ మందిర్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కార్యనిర్వాహక ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కమిషనర్‌ను కలిసిన సచివాలయ కన్వీనర్లు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సచివాలయాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సచివాలయ కన్వీనర్లు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కలిసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కమీషనర్ మర్యాదపూర్వకంగా కలిసిన కన్వీనర్లు సచివాలయానికి సంబంధించిన పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, కుర్చీలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కమీషనర్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్‌ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డొక్కమాల పవన్‌కుమార్, మొగిలి నాగరాజు, కాలగడ్డ మనోహర్, చందు, ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో తుగ్లక్ పాలన : తులసిరెడ్డి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు నరెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. మంగళవారం కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన బిజెపి కనుసన్నలలోనే వైసిపీ పాలన నడుస్తోందన్నారు. గన్నవరంలో వైసిపి నాయకుల దాడిని కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికే కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అదే అమరావతి అనేదే కాంగ్రెస్ పార్టీ నినాదమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, కొమ్మినేని సురేష్, పి ఏసుదాసు, చెరుకూరి హరికృష్ణ, పి నాగేశ్వరరావు అక్కల ప్రసాద్, రాగాల రాము, శ్రీనివాసరావు, సుధాకర్‌రావు, దార్ల నరసింహరావు పాల్గొన్నారు.

పోర్టు నిర్మాణానికి వేగంగా అడుగులు : పేర్ని

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు పోర్టు నిర్మాణంలో కీలక దశ భూసేకరణ పనులను పూర్తి చేస్తూ పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులను ముందుకు వేస్తోందని మాజీ మంత్రి, బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. మంగళవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆయన బందరు పోర్టు పనులకు రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూమిని ఇచ్చిన గోపువానిపాలెం,

రైతులను సన్మానిస్తున్న పేర్ని వెంకట్రామయ్య (నాని)

కరగ్రహారం, మేకావానిపాలెం రైతులను సన్మానించి అభినందించారు. వారితో పాటు భూసేకరణకు కృషి చేసిన రెవెన్యూ, మచిలీపట్నం పోర్టు అభివృద్ధి సంస్థ అధికారులను ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, రెవెన్యూ అధికారుల సహకారంతో త్వరలో పోర్టు పనులను ప్రారంభించే దిశగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బందరు వాసుల చిరకాల వాంఛ బందరు పోర్టును ప్రభుత్వమే సొంతంగా నిర్మించేలా పూనుకున్నారన్నారు. ముఖ్యమంత్రి పోర్టు పనులను ప్రారంభానికి ముందే రహదారులు, పరిపాలన పరమైన భవనాలను నిర్మించడానికి మెగా ఇంజనీరింగ్ కంపెనీకి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. రహదారుల నిర్మాణానికి మూడు దశల్లో భూసేకరణ చేపట్టామని, మొదటి దశలో బీచ్ రోడ్డు నుండి పోర్టు నిర్మాణ స్థలం వరకు 145.64 ఎకరాలు, రెండవ దశలో బీచ్ రోడ్డు నుండి పోతేపల్లి రైల్ గేట్ వరకు 50.31 ఎకరాలు, మూడవ దశలో పోతేపల్లి నుండి 216. ప్రధాన జాతీయ రహదారి వరకు 30.64 ఎకరాల భూమిని సేకరించడానికి ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశామన్నారు. మొదటి దశలో బీచ్ రోడ్డు నుండి పోర్టు నిర్మాణం చేపట్టే స్థలం వరకు ముడా, ప్రభుత్వ, అసైన్డ్, పట్టా భూములను సేకరించామని, అందుకు మార్కెట్ ధర ప్రకారం రైతులకు నగదును చెల్లించేందుకు బ్యాంకులకు అవార్డు పాస్ చేసి ఆన్ లైన్ ద్వారా బ్యాంకులకు చెల్లించడం జరిగిందని, బుధవారం రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ అవుతాయని ఆయన తెలిపారు. రైతులకు నగదు జమ అయిన వెంటనే పోర్టు స్థలం దగ్గరకు కొందరాళ్లను తీసుకువెళ్లే నిమిత్తం రహదారుల నిర్మాణానికి సంబంధించిన పనులు మొదలవుతాయని, మార్చి 10 లోపు తాత్కాలిక రహదారులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏప్రిల్ మాసాంతానికి రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. మిగత దశల్లోని భూసేకరణకు ఆయా రైతులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. మార్చి చివరి లేదా ఏప్రిల్ మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోర్టు పనులు ప్రారంభమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీవో ఐ.కిషోర్, మచిలీపట్నం పోర్టు అభివృద్ధి సంస్థ (ఎంపిడీసీ) ఎండి విద్యాశంకర్, బందరు తహసీల్దారు డి.సునీల్ బాబు, ఇతర రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆక్వా జోన్ భూములను పునఃపరిశీలించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ఆక్వా జోన్ పరిధిలోని భూములను రీవెరిఫై చేసి ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో ఆయన మత్స్య, వ్యవసాయ, ఇరిగేషన్, అటవీశాఖ అధికారులతో జోన్ డిక్లరేషన్ అంశంపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి నాన్ ఆక్వాజోన్ పరిధిలో ఉన్న అర్హత గల భూములను ఆక్వా జోన్ పరిధిలో చేర్చే క్రమంలో భూములను రీవెరిఫై చేయాలన్నారు. జిల్లాలో ఆక్వా జోన్ పరిధిలో ఉన్న 13 మండలాల్లోని భూములను వెరిఫై చేయాలన్నారు. వీటిలో ప్రభుత్వ భూములు, పోరంబోకు, అభ్యంతరకర భూముల్లో ఆక్వా సాగు భూములను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జెడి ఎన్.శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి మనోహరరావు, తహశీల్దార్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : తన్నీరు

ప్రజాశక్తి-గన్నవరం

లక్షలాది రూపాయలు పంట, యంత్రాలకు రుణాలు ఇవ్వడం ద్వారా రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన ఉంగుటూరులో రూ.1.03 కోట్లతో కెడిసిసి ఉంగుటూరు బ్రాంచి నూతన భవన నిర్మాణానికి మంగళవారం ఆయనతోపాటుగా గన్నవరం ఎమ్మెల్యే

పనులకు శంకుస్థాపన చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు

డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ శంకుస్థాపన చేశారు. తొలుత కెడిసిసి ఉంగుటూరు బ్రాంచి మేనేజర్ సాంబశివరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కోపరేటివ్ బ్యాంకుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే వంశీమోహన్ మాట్లాడుతూ రైతాంగ శ్రేయస్సుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ పెట్టుబడులకు, రైతు ఆర్థిక లావాదేవీలకు ఇబ్బందులకు కలగకూడదనే ఉద్దేశంతో ఉంగుటూరులో కెడిసిసి బ్రాంచి గతంలో పునఃప్రారంభించామన్నారు. ఈకార్యక్రమంలో కెడిసిసి డైరెక్టర్ పడమట సుజాత, ఎంపిపి వడ్డమూడి సరోజిని, ఉంగుటూరు పిఏసిఎస్ ఛైర్మన్ పంట లక్ష్మణరావు, గ్రామసర్పంచ్ కాటూరి వరప్రసాద్, ఎంపిటిసి బొత్స సింహాచలం, కెడిసిసి సీఈవో ఎ.శ్యామమనోహర్, డిజిఎం పి.జె.ఎస్ ప్రభాకర్, ఎజిఎం శ్రీనివాస్, ఇంజనీరింగ్ సూపర్వైజర్ వై.శ్రీనివాసరావు, ఉంగుటూరు బ్రాంచి మేనేజర్ ఎం.సాంబశివరావు, సూపర్వైజర్ షబ్బీర్, వైసీపి మండల కన్వీనర్ గుడిసె బాలస్వామి, గన్నవరం ఎఎంసి చైర్పర్సన్ రామిశెట్టి అంజనీకుమారి, పొణుకుమాడు, నాగవరప్పాడు, ఇందుపల్లి గ్రామాల సర్పంచ్లు అన్నే సుబ్బలక్ష్మి, షేక్ పెదనాగూర్, బండి వెంకటలక్ష్మి, నందమూరు ఎంపిటిసి టివి.ఎన్ ప్రసాద్, ఉంగుటూరు సొసైటీ కార్యదర్శి గంటా వెంకటేశ్వరరావు, ఆముదాలపల్లి సొసైటీ ఛైర్మన్ నిమ్మగడ్డ రాజు, కార్యదర్శి సిహెచ్ హర్ష ప్రసాద్, కొయ్యగూరపాడు సొసైటీ ఛైర్మన్ తోట శ్రీనివాస్, కార్యదర్శి ఈ. వి. రవీంద్రబాబు, ఎలుకపాడు సొసైటీ ఛైర్మన్ పి. శ్రీధర్, కార్యదర్శి పి. యేసు, వెల్దిపాడు సొసైటీ ఛైర్మన్ సిహెచ్ శివనాగేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కనీస వేతనాలివ్వాలి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి, కనీస వేతనాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ ఎపి మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అజీజ్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే మంచి లక్ష్యాలతో ప్రారంభించినటు వంటి ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాలకి విరుద్ధంగా నీరుగారుస్తున్నయన్నారు.అనేక సం?లుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తోందన్నారు. కార్మికులకు 12 నెలలకు వేతనాలు ఇవ్వాలనీ, ఉద్యోగభద్రత కల్పించాలనీ, అగ్నిప్రమాదాలకు గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్యకర్తలు ఎం.మురళి, మండల కార్యదర్శి ఎం.లక్ష్మి, కె.పద్మ, సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయరావు ఉన్నారు.

గ్రంథాలయాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఘంటసాల

మండల పరిధిలోని శ్రీకాకుళం, కొడాలి శాఖా గ్రంథాలయాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.రవికుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రంథాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తకాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయాధికారులు దారా సుజాత, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-మోపిదేవి

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం మోపిదేవి సచివాలయం-1 పరిధిలో నిర్వహించారు. సింహాద్రి రమేష్ బాబు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమం అంటే ఏమిటో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూపిస్తున్నారన్నారు. ప్రజలంతా మరోసారి సిఎం జగన్మోహనరెడ్డికి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం

బాపులపాడు మండలంలోని కాకులపాడు, వీరవల్లి, కోడూరుపాడు, ఎ.సీతారాంపురం గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఇళ్ల లేఅవుట్లను ఎంపీడీవో కే.ప్రభాకరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరుపాడులో కరెంటు స్తంభాల ఏర్పాటు, ఎ.సీతారాంపురంలో మట్టి పూర్తిగా వెవలింగ్ చేశామన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తామన్నారు.

24న మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు రంగయ్య చౌదరి పబ్లిక్ స్కూల్లో ఈనెల 24న మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు, వెనిగండ్ల ఫౌండేషన్ ఛైర్మన్ వెనిగండ్ల రాము తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ఉచిత టెస్టులు, మందులు, వైద్య సేవలు నిపుణులచే అందిస్తారని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత నేత్ర పరీక్షలు కళ్లజోళ్ళు, దంత పరీక్షలు, జనరల్ మెషిన్, గుండె పరీక్షలు, ప్రశూతి పరీక్షలు ప్రముఖ వైద్యులు చేస్తారని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని గుడివాడ నయోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు.

26న చెస్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం స్రవంతి స్కూల్, ది ఇండియన్ కింగడమ్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆల్ కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సహాయ సహకారాలతో అండర్ 11 బాలుర, బాలికల సెలెక్షన్ చెస్ (చదరంగ పోటీలు) టోర్నమెంట్ ఈనెల 26న జరగనున్నాయి. ఈ టోర్నమెంట్లో మొదటి రెండు స్థానాల్లో నిలచిన బాలబాలికలను ఎపి స్టేట్ చెస్ టోర్నమెంట్కి ఎంపిక చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. అందరూ తప్పకుండా andrachess.orgలో మాత్రమే ఈనెల 25లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు చరవాణి : 9059544870లో సంప్రదించాలని గన్నవరం చెస్ మేనేజర్ కె.ఆనంద్ తెలిపారు.

2 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

ప్రజాశక్తి - మొవ్వ

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చి రెండు నుంచి ఏడో తేదీ వరకూ ఆరు రోజుల పాటు ప్రాక్టికల్ పరీక్షలు మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు బి ఎస్ఆర్ వి ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలకు ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ ఎంపిసి గ్రూప్ విద్యార్థులు 81 మంది, బైపిసి గ్రూప్ నుండి 63 మంది,వృత్తి విద్యా కోర్సులైన ఆర్ ఇటి,ఒ.ఏఎస్ ,ఎ అండ్ టీ గ్రూపుల నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులు 70 మంది ,ద్వితీయ సంవత్సరం 30 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ఉషారాణి నిర్వహణలో సిసి కెమెరాల నిఘాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యన ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందుగా సంబంధిత పరీక్షకు సంబందించిన ప్రశ్నాపత్రాలు లాగిన్ ద్వారా తీసుకునేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆదేశాలు ఇచ్చారని కళాశాల ప్రధానాచార్యులు బి.ఎస్ ఆర్ వి ప్రసాద్ వివరించారు.

సమన్వయ కమిటీని నియమించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా సమన్వయ కమిటీ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కుచట్టం సమర్థవంతంగా అమలుచేయ డానికి జిల్లాలో ఇద్దరు కార్యకర్తలను చట్టం కో-ఆర్డినేటర్ జిల్లాకలెక్టర్, నోడల్ ఆఫీసర్గా జిల్లా రెవిన్యూ అధికారి జిల్లాకమిటీలను ఏర్పాటుచేయాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలో డిసెంబర్ నెలలో ప్రారంభం కావాల్సిన నీటితీరువా వసూలు ప్రారంభించాలని స్పందనలో వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి గ్రామోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి

మండల పరిధిలోని పెద్ద కళ్ళేపల్లి గ్రామంలోని శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారికి వసంతోత్సవం, శమీ వృక్ష పూజ, అనంతరం రాజాధిరాజంపై గ్రామోత్సవం, తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐక్యంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఐక్యమత్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోగలమని పంచాయతీ కార్యదర్శుల ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అన్నారు. గండిగుంట సచివాలయంలో మంగళవారం మండల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకునూరు గ్రామ కార్యదర్శి పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు అన్నారు. ది న్యూ ఇండియా జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్‌ఖాన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకటనారాయణ ఆధ్వర్యంలో నందిగామ పాత కరెంట్ ఆఫీస్ బజారులో విన్ఫినిత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులను ఆర్‌డిఒ ప్రారంభించి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించటం వల్ల వ్యక్తిత్వం పెరుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో యువత అన్ని రంగాల్లో రాణించటానికి ఇంగ్లీష్ పరిజ్ఞానం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, నివాస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మాధురి, నందిగామ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెలది సుగుణశేఖర్ రావు, సీనియర్ జర్నలిస్టు డా.ఘంటా విజయ్‌కుమార్, విన్ఫినిత్ లీడర్స్ పి.వీరబాబు, శ్రీనివాసరాజు, యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, కెడిసిసి రిటైర్డు రిజిస్ట్రార్ కోట దేవదాసు, సీనియర్ అధ్యాపకులు ఖాజా మహమ్మద్ పాల్గొన్నారు.

డొంక రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-కంచికచర్ల: జగనన్న కాలనీలకు వెళ్లే డొంక రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్లలో దీక్ష కళాశాల వద్ద నుండి జగనన్న కాలనీకి వెళ్లే డొంక రోడ్ల అభివృద్ధికి మండల పరిషత్ నిధులు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు, ఎంపిడీఓ కె బాలశంకరరావు, కార్యదర్శి కనగాల రవికుమార్, ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ప్రొబెషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలకు ఈ నెల 22వ తేదీన ఉదయం పదిగంటలకు బహిరంగ వేలం జరుగుతుందని మైలవరం ఎస్ఐ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 46 వాహనాలకు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఇన్‌చార్జ్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలం పాట జరుగుతుందని పేర్కొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి శిఖరాలకు ఎదగాలని ఉల్లాస ట్రస్ట్ నిర్వాహకులు కురపాటి కృష్ణంరాజు, అంజయ్య రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 9, 10 తరగతి చదువుతున్న పది మంది మెరిట్ విద్యార్థులకు ఉల్లాస ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని, ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కూరపాటి రామరాజు జ్ఞాపకార్థంగా పది మంది విద్యార్థులకు వెయ్యి రూపాయలు చొప్పున నగదును పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.హేమమాధవి, గ్రామ సర్పంచి మాడుగుల లాజర్, ఎస్ఎంసి చైర్మన్ కోలికపోగు వెంకట్రావు, గ్రామ పెద్దలు మండపూడి మురళి పాల్గొన్నారు.

ఆయకట్టు భూములకు సాగునీరు అందేనా?

ప్రజాశక్తి-నందిగామ: ఐడిసి నిధులు, నీటి పారుదల సంస్థ నిధులతో చేపట్టిన ఎత్తిపోతల పథకాలు నాలుగేళ్లు పూర్తవుతున్నా పూర్తికాక చివరి భూములకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్‌పి కాలవల ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించటానికి కృష్ణానదిపై రెండు ఎత్తిపోతల పథకాలు నిర్మించేందుకు గత ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. కొంతమేర పైపులైను విస్తరణ, ఇన్‌టెక్ వెల్ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. పూర్తయితే ఆయకట్టు చివరి భూములకు కృష్ణానది నీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నందిగామ, చందర్లపాడు మండలాల నాగార్జున సాగరకాలవలకు నీరు అందించటానికి కాట్రేనిపల్లి వద్ద నదిపై కేతవీరునిపాడు-గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాలు నిర్మించటానికి ఐడిసి రూ.34.49 కోట్ల వ్యయంతో ప్రతిపాదించింది. ఈ పనులకు 2018లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. దీని ద్వారా కేతవీరునిపాడు, గుత్తవారిపాలెం ఎన్ఎస్‌పి మైనరు కాలవల ఆయకట్టులో 2120 మంది రైతులకు 5225 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కృష్ణానది ఒడ్డున పంప్‌హౌస్ నిర్మాణం పూర్తి చేశారు. అక్కడ నుండి ఈ కాలవ 10.5 కిలోమీటర్ల పొడవునా పైపులైను విస్తరించారు. చందాపురం వద్ద కేతవీరునిపాడు ఎత్తిపోతల పథకాలకు 350 మీటర్ల గ్రావిటీ పైపులైను విస్తరించాలి. కృష్ణానదిలో ఇన్‌టెక్ వెల్స్ నిర్మించాలి. ఈ పనుల్లో జాప్యం వల్ల ఆయకట్టుకు సాగునీరు సరాఫరా కాక నష్టపోతున్నామని చందాపురం, కేతవీరునిపాడు, అడివిరావులపాడు, ముప్పాళ్ళ, గుత్తవారిపాలెం గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ట్రైల్ రన్ పరిశీలించారు. వీటి నిర్మాణం పూర్తయితే కాలవల ఆయకట్టులో పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలకు నీరందుతుంది.

సాగునీరు లేక ఎండిపోతున్న ముప్పాళ్ల మైనరు కాలవ

మే నాటికి పనులు పూర్తి

ఐడిసి నందిగామ డిఇఇ నాగమణి

కృష్ణానది ఒడ్డున హెడ్ వర్క్సు పూర్తయ్యాయి. అక్కడ నుండి కాలవలకు 10.5 కిలో మీటర్ల దూరం గ్రావీటి పైపులైను విస్తరించటం జరిగింది. 350 మీటర్ల గ్రావిటీ పైపులైను విస్తరించాల్సి ఉంది. ఇన్‌టెక్ వెల్ నిర్మించాల్సి ఉంది. నదిలో నీరు తగ్గుతుంది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మే నాటికి పనులు పూర్తవుతాయి.

నీటి కోసం రోడ్డెక్కిన రైతులు

ప్రజాశక్తి-వత్సవాయి: సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కారు. మిర్చి పంట పూర్తిగా ఎండిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దాములూరు మేజర్ కాలువకు సాగునీరు రాకపోవడంతో మంగళవారం చిల్లకల్లు వైరా రహదారిపై రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పెద్ది రామారావు, ఉయ్యూరు అప్పారావు మాట్లాడుతూ

చిల్లకల్లు-వైరా రహదారిపై నిరసన

దాములూరు మేజర్ కాలువకు సాగునీరు రాకపోవడంతో దిగువ ప్రాంతాలైన వేములనర్వ, ఖమ్మంపాడు, కాకరవాయి, మాచినేనిపాలెం, వత్సవాయి, కొత్త వేమవరం తదితర గ్రామాల్లో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వేసిన మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే తరుణంలో మిర్చి కాయలు, చెట్లు ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. నాగార్జునసాగర్‌లో పుష్కలంగా నీరున్నా దాములూరు మేజర్ కాలువకు మాత్రం సాగునీరు రాకుండా నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది ఆందోళనలో పాల్గొనడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంత బోనకల్ పోలీసులు పోలీస్ రైతులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు.

రేపు ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

యూనిఎక్స్‌పర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ గురువారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 'ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే' నిర్వహిస్తున్నట్లు యూనిఎక్స్‌పర్ట్స్ ఎపి ఆపరేషన్ హెడ్ చైతన్య వాడవల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల కార్యాలయంలో మంగళవారం ఆయన బ్రోచర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ అడ్మిషన్ డేలో ఆస్ట్రేలియాకు చెందిన పది విశ్వవిద్యాలయాలు పాల్గొంటాయని తెలిపారు. నేరుగా వారితో మాట్లాడి అడ్మిషన్ పొంది స్కాలర్‌షిప్ విధానాన్ని గురించి తెలుసుకొని స్పాట్ అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సారి ఆస్ట్రేలియాలో అడ్మిషన్ పొందిన వారికి వర్క్ పర్మిట్ అవకాశం ఐదు సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదని, మరిన్ని వివరాలకు 8978787855 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం స్థానిక గెంటేల శకుంతలమ్మ కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయనతో పాటు విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకొని భావి.ారత పౌరులుగా మారాలని సూచించారు. అనంతరం ప్రథమ శ్రేణి సాధించిన విజయ, బెస్ట్ స్టూడెంట్ అవార్డు గోపికృష్ణ, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ తిరుపతమ్మకు ఒక్కొక్కరికి పది వేల రూపాయలు విమలాభాను ఫౌండేషన్ తరపున విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జానీ ఖాన్, అల్ట్రాటెక్ సిమెంట్ చైర్మన్ శ్రీధర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.37 లక్షలు

పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో టిటిడి కల్యాణ మండపం నిర్మాణానికి రూ.37 లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, సామినేని వెంకటకృష్ణప్రసాద్‌బాబుకు రాంకో ప్రతినిధులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కల్యాణ మండపం నిర్మాణం గురించి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సంప్రదించగా రెండంతస్తుల భవన నిర్మాణానికి రూ.2.50 కోట్లు, ప్రహరీ గోడకు రూ.40 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. టెండర్లు పిలిచిన అనంతరం తొమ్మిది నెలల్లో నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల వెంకటచలం, మార్కెట్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవల భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు

వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని అక్కపాలెం గ్రామంలో జిల్లా శిక్షణా సమన్వయకర్త టి.మాధవీలత ఆధ్వర్యంలో మంగళవారం పంటలో ఎరువుల వినియోగంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యంలో భాగంగా సేంద్రియ ఎరువులతో పాటు, సూటి ఎరువుల వాడకం గురించి సమగ్రంగా వివరించారు. గరికపాడులోని కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు, ఆకు ముడత పురుగుల యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెనడి, సర్పంచ్ రవికుమార్, ఎడిఎ మోనిష, వ్యవసాయ అధికారిణి పద్మ పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం

ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ వేస్ట్‌తో బెస్ట్ అనే అంశంపై ఇస్రో స్టూడెంట్ చాప్టర్ వారు నిర్వహించిన పోటీలలో స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మంగళవారం తెలిపారు. తమ కళాశాలకు చెందిన మెకానికల్ విద్యార్థులు పి.వెంకట సాయి, ధీరజ్ కార్తీక ద్వితీయ స్థానంలో నిలిచారని, తేజా, హారిక, తేజస్వి కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు.

వత్సవాయిలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-వత్సవాయి

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. వత్సవాయి గ్రామంలో నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో ప్రజలు ముఖ్యంగా మహిళలు విసుగు చెందారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయన్నారు. ఎన్నడూ లేని విధంగా పన్నుల భారాలు మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి రమేష్, నెల్లూరి శ్రీను, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, చెన్న బాలకృష్ణ, కనతాల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారంనాడు జరిగాయి. పలుచోట్ల తెలుగుతల్లి విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. **గుడ్లవల్లేరు :** స్థానిక శ్రీ సాయి విద్యా నికేతన్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు తల్లిని పూజించి పూలమాలతో సత్కరించారు. ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** శ్రీ శ్రీ రచించిన 'మహాప్రస్థానం'పై సాహితీ స్రవంతి, పామర్రులోని టివిఎస్ఆర్ అండ్ ఇఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం చర్చా-గోష్ఠి జరిగింది. మహాప్రస్థానంలో ఉన్న పలు కవితలను ధారాళంగా మాట్లాడి శ్రోతలను ఆకట్టుకున్నారు. డిగ్రీ, జూనియర్, ఎవిఆర్ఎం ఐటిఐ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సభకు ధునుకు రఘునాథరావు (సివిక్స్ లెక్చరర్) అధ్యక్షత వహించారు. పామర్రు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. అడపా కేదారి, సిహెచ్ రవికుమార్, కవి దాసు, కాటూరి వెంకట మురళీకృష్ణ, పద్మశ్రీ ఘంటసాల ఎస్పీ బాలు స్మారక సంగీత కళా పీఠం అధ్యక్షులు పద్మ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు మేరీ కృపావతి, రాధిక, సురేష్, సిఐటియు జిల్లా నాయకులు, ఒడుగు గంగాధర్ ప్రసాద్, వేము పెదబాబు, ఐ.రాజు, ప్రజానాట్యమండలి కళాకారులు తోడేటి ఆధిశేషు, రామస్వామి పాల్గొన్నారు. **గన్నవరం :** సమాజంలో అణగారిన వర్గాలను తన కవిత్వం, రచనల ద్వారా చైతన్యవంతులు చేసిన మహాకవి శ్రీశ్రీ మాతృభాషకు పెద్దపీట వేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా, రెడ్ బుక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దావాజీగూడెంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సెమినార్, శ్రీ శ్రీ కవిత్వం పఠనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని సాహితీ స్రవంతి, గన్నవరం బాలోత్సవం, పాలిటెక్నిక్ కాలేజీలు సంయుక్తంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత్రి కోడె యామినీ దేవి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఆర్థిక విశ్లేషకులు, కృష్ణ సాయి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ జి.వెంకట్రావు ప్రధాన ప్రసంగం చేశారు. ప్రముఖ రచయిత్రి యామిని దేవి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బెహరా శ్రీనివాస్ మాట్లాడారు. బాలోత్సవం గన్నవరం కమిటీ కార్యదర్శి కర్రా వరప్రసాద్ శ్రీ శ్రీ మహాప్రస్థానం నుంచి కవితా పఠనం చేసి సభికులను ఉత్తేజ పర్చారు. సభలో రెడ్ క్రాస్ చైర్మన్ మాధవి, లెక్చరర్స్ వి.వి కృష్ణమోహన్, ఎలీషా దేవ సహాయం, మురళి, సీఐటీయూ నాయకులు మరియదాసు, ఆంజనేయులు గంగాధర్, రవి తదతరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** తెలుగు భాషలోని మాధుర్యం ప్రపంచంలోని మరే భాషకూ లేదని ప్రముఖ కవి, పండితులు డాక్టర్ శ్యామలానంద ప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తొలుత తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కోనపురెడ్డి చంద్రశేఖర్, టిడిపి నాయకులు చెన్ను గాంధీ, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో తెలుగుభాషా వికాస సమితి సమన్వయ కర్త డిఆర్‌డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కొడాలి సోమసుందరరావు, ఎం.వి.జి అంజనేయులు మాట్లాడారు. విశ్రాంత ఉపాధాయ్యులు పాపనబోయిన వెంకటేశ్వర్లుకు ఎంఆర్ సాహితి పురస్కారాన్ని అతిథుల చేతుల మీదుగా అందజేశారు. గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి ప్రవీళకా, పిన్నమనేని వేణుగోపాలరావు, రామచంద్రరావు, జి.మోహనబాబు, అవిర్నేని వెంకటేశ్వరరావు, ఎన్.వెంకటరామారావు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంపై కవితా పఠనం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహనరావు, జూనియర్ కాలేజీలో సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు. డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ డాక్టర్ జి ఆనంద్ కుమార్, జూనియర్ కాలేజీలో తెలుగు లెక్చరర్ భవాని సందేశాలు ఇచ్చారు. డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ బి.దేవ జయరాజు, లెక్చరర్లు బి.వేదాంతం, ఆర్.హిమాలిని దేవి, జ్యోత్స్న సుజాత, ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, అజయ్‌ఘోష్, పరుచూరి ధనశ్రీ, మాజేటి శివ శ్రీనివాసరావు, కొల్లాటి శ్రీనివాసరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **గుడివాడ:** మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని తెలుగు పండితులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాఘవాచారి అన్నారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు ఎల్.సురేంద్ర అధ్యక్షతన జరిగిన మాతృభాషా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నవీన్, సాహితీ స్రవంతి సహాయ కార్యదర్శి శ్రీ కుమార్ , మహిళా కార్యదర్శి రూప, గుడ్లవల్లేరు సాహితీ స్రవంతి కార్యదర్శి పీటర్, జరిగింది. రంగస్థల కళాకారుడు వెంకటేశ్వరరావు, రేపాని కొండ, పూర్ణచంద్రరావు , విశ్వేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు ఆర్‌సి పి రెడ్డి, షౌకాతున్నీసా, రజిని, హఫీజా తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవి పంచాయతీలోని అంబేద్కర్ నగర్ కాలనీలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాజుల పార్వతిదేవి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులు తెలుగు తల్లి, జాతీయ నాయకుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలుగు భాష ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. **ఉయ్యూరు :** ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో వేడుకలు జరిగాయి. శ్రామిక భవనంలో జరిగిన కార్యక్రమంలో బి.రాజేష్, సజ్జా బాల గంగాధర్, బి.కీర్తి, ప్రశాంతి, కంభం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం (హనుమాన్ జంక్షన్) : నందూరి ప్రసాదరావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం పుస్తకంపై చర్చా గోష్ఠి జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు (రిటైర్డ్) డాక్టర్ లలిత కామేశ్వరి మాట్లాడారు. సాయి గీతాంజలి, సాయి గౌతమి, సిద్ధార్థ విద్యాలయం, విజయ జూనియర్ కాలేజ్, బాపులపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నందూరి ప్రసాదరావు విజ్ఞాన కేంద్ర కన్వీనర్, రిటైర్డ్ టీచర్ దయాల ప్రభాకర్ అధ్యక్షత వహించారు. జమాతే ఇస్లాం హింద్ నుండి షేక్ నజీర్ షేక్ బాషా, టీచర్ ప్రతిపాటి రవికుమార్, తోట సాంబశివరావు, కోరం రవి,కొత్తూరు కిషోర్, రాజనాల సురేష్, నోచర్ల నాగేశ్వరరావు, బలుసుపాటి శ్రీను పాల్గొన్నారు.

మాతృభాషలో మాట్లాడితేనే సంతృప్తి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మాతృభాషలో మాట్లాడటంలో ఉండే సంతృప్తి మరే ఇతర భాషలో మాట్లాడినా రాదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం స్మృతి వనంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని

మాట్లాడారు. భాష ఒక జాతి ఉనికిని, సంస్కృతిని మొత్తంగా జీవన విధానాన్నే పరిచయం చేస్తుందన్నారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోక తప్పబోదన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, వెలుగు ఫౌండేషన్ చైర్మన్ ఎన్.బాబు (చందమామ బాబు) తదితరులు పాల్గొన్నారు.

మృతభాషను చేయొద్దు: బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

మాతృభాష పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోగా భాషా ద్రోహానికి జగన్ ప్రభుత్వం పాల్పడుతోందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తన కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యునెస్కో ప్రాథమిక విద్య మాతృభాషలో జరపాలనీ, మత భాషలు కాకుండా చూసుకోవాలని అంతర్జాతీయ భాష దినోత్సవాన్ని ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్లో తెలుగు మాధ్యమాన్ని తీసివేసి ప్రాథమిక విద్య కూడా ఇంగ్లీషులోనే బోధిస్తున్నారని విమర్శించారు.

మోపిదేవిలో

గుడివాడలో

గన్నవరంలో

పామర్రులో

అవనిగడ్డలో

బంటుమిల్లిలో

గుడ్లవల్లేరులో

సమాజ మార్పుకు ప్రేరణగా శ్రీశ్రీ సాహిత్యం : వైఎన్

మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

కృష్ణాప్రతినిధి : శ్రీశ్రీ సాహిత్యం సమాజ మార్పుకు ప్రేరణగా నిలుస్తూ ప్రజలను చైతన్యపరుస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. రెడ్‌బుక్ డేను పురస్కరించుకుని మచిలీపట్నం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం పఠన కార్యక్రమాన్ని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఐలూ జిల్లా అధ్యక్షులు వేము కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మహాప్రస్తానం ప్రాధాన్యతను వివరించారు. వై.నరసింహారావు మాట్లాడుతూ రష్యాలో సోషలిజం వచ్చిన తర్వాత ఆ ప్రభావంతో శ్రీశ్రీ అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల ముందు ఉంచారని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవి, మాదల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, పార్టీ కమిటీ సభ్యులు జయరావు, చంద్రపాల్, యూనస్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి, ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ విజయలక్ష్మి, కె.సుజాత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి గోపాలరావు పాల్గొన్నారు.

'చలో గన్నవరం'ను అడ్డుకున్న పోలీసులు

నేతల ముందస్తు అరెస్టు, గృహ నిర్బంధం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

టిడిపి కార్యాలయంపై దాడి నేపథ్యంలో మంగళవారం 'చలో గన్నవరం' కార్యక్రమానికి ఆ పార్టీ పిలుపు నిచ్చింది. అయితే పోలీసులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ముందస్తు అనుమతి లేదని చెబుతూ గన్నవరం వెళ్లేందుకు సిద్ధపడిన టిడిపి నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. కొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. నాటకీయ పరిణామాల మధ్య టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తోపాటు మరో 11 మంది నేతలను మంగళవారం 3.30 గంటల సమయంలో కోర్టులో ప్రవేశపెట్టారు.

నేతల అరెస్టు

మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణను మచిలీపట్నంలో గృహ నిర్బంధంలో ఉంచారు. హైదరాబాద్ నుంచి వస్తున్న మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రను చిల్లకల్లు వద్ద అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలో టిడిపి నేత బుద్దా వెంకన్నను గృహ నిర్బంధంలో ఉంచారు. పెనమలూరు మాజీ ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్, టిడిపి తాడిగడప మున్సిపాల్టీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకుని నాగాయలంక స్టేషన్‌కు తరలించారు. దీంతో వారు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. వారికి పోలీసులు నోటీసులిచ్చి విడుదల చేశారు. సోమవారం రాత్రి గన్నవరంలో అదుపులోకి తీసుకున్న 16 మంది టిడిపి కార్యకర్తలను మచిలీపట్నంలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో ఉంచారు. అనంతరం తాలూకా స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వీరందరికి నోటీసుల జారీ చేసి విడుదల చేశారు.

సిఐ ఫిర్యాదుతో టిడిపి నేతలపై కేసులు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం సిఐ కనకారావు ఫిర్యాదుతో టిడిపి నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరు టిడిపి నాయకులు వల్ల తనకు ప్రాణహాని ఉందని, ఈఘటన సమయంలో తనని కులం పేరుతో దూషించారని ఎస్ఐ కనకారావు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హత్యాప్రయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కింద టిడిపి నేతలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై కేసులా ? : టిడిపి ప్రశ్న

టిడిపి కార్యాలయంపై దాడి చేసిన వారిని వదిలేసి బాధితులపై రకాల కేసులు పెట్టి కోర్టులో హాజరుపర్చడం దారణమని టిడిపి నాయకులు కేశినేని చిన్ని వ్యాఖ్యానించారు. టిడిపి నేతలను కోర్టుకు తరలించే క్రమంలో గన్నవరం పోలీస్‌స్టేషన్ వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసనకు దిగాయి. పోలీసుల ఆంక్షలు ఛేదించుకుని కేశినేని చిన్ని, గుడివాడకు చెందిన వెనిగండ్ల రాము పోలీసుస్టేషన్‌కు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ ఎంఎల్‌ఎ రావి వెంకటేశ్వరరావు, టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టి ముక్కల రఘురామరాజు గన్నవరం కోర్టు వద్దకు వెళ్లారు.

వివిధ సెక్షన్ల కింద పలువురిపై కేసులు

హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ సహా వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వైసిపి నేతల ఫిర్యాదు మేరకు 60 మందికిపైగా టిడిపి నేతలు, ఇతరులపై కేసులు నమోదయ్యాయి. టిడిపి నేతలు దొంతు చిన్నా, దొంతు రాణి సహా మరో 30 మందికిపైగా టిడిపి శ్రేణులపై హత్యాయత్నంతోపాటు 143, 147, 341, 333, 353, 307, 448, 143, 147, 506, 509 రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అలాగే పట్టాభి, మరో 16 మందిపై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు, పెనమలూరు మాజీ ఎంఎల్‌ఎ బోడె ప్రసాద్‌తో పాటు మరో 11మందిపై 353, 143, 147, 149 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

పోలీసులు కొట్టారని చేతులు చూపిన పట్టాభి

గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎదుట టిడిపి నేతలను పోలీసులు హాజరుపర్చారు. పోలీసులు తనను కొట్టారని కోర్టుకు వెళ్తూ తన చేతులను చూపారు. గన్నవరం పిఎస్‌లోనే టిడిపి నేతలకు వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరుపర్చారు. తోట్లవల్లూరు పిఎస్‌లో తన భర్తను ముసుగు ధరించిన ముగ్గురు కొట్టారని, హింసించారని ఆయన భార్య చందన ఆరోపించారు. ముందుగా సోమవారం గన్నవరం పోలీసుస్టేషన్‌కు వచ్చిన పట్టాభిని పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనంలో ఎక్కించుకుని అక్కడి నుంచి వేరే చోటికి తరలించారు. తొలుత వీరవల్లి, అనంతరం హనుమాన్‌జంక్షన్ పోలీసుస్టేషన్లకు తీసుకెళుతున్నట్లు చెప్పినా ఆ రెండు చోట్లకు తీసుకురాలేదు. ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంచడం, ఎక్కడ ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వకపోవడంతో టిడిపి శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి.

పట్టాభి ఇంటి వద్ద ఉద్రిక్తత

- పట్టాభి సతీమణి గృహ నిర్బంధం

ఇంటిపైకి ఎక్కి టిడిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గన్నవరంలో జరిగిన ఘటనల నేపథ్యంలో టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టభిరామ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆయనను ఎక్కడికీ తీసుకెళుతున్నదీ తెలియజేయకపోవడంతో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగాయి. విజయవాడ గురునానక్ కాలనీలోని పట్టాభి ఇంటికి మంగళవారం ఉదయం ఆ పార్టీ శ్రేణులు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయన భార్య చందన తీవ్ర నిరసన చేశారు. టిడిపి నాయకులు పిల్లి మాణిక్యాలరావు తదితరులు పట్టాభి ఇంటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. పట్టాభి ఇంటి పైకి ఎక్కిన వారిని టిడిపి నాయకులు నాగుల్‌మీరా వారించి కిందకి తీసుకొచ్చారు. గన్నవరం టిడిపి కార్యాలయానికి వెళ్లిన తన భర్తను పోలీసులు అదుపులో తీసుకున్నాయరని, ఆయన వివరాలను చోప్పకపోతే డిజిపి ఆఫీసు వద్ద నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. దీంతో పెద్దఎత్తున పోలీసులు పట్టాభి ఇంటి వద్దకు చేరుకుని ఆమెను గృహ నిర్బంధంలో ఉంచారు. దీంతో ఇంటి వద్దే చందన నిరసన తెలిపారు. పట్టాభికి ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి, డిజిపిదే బాధ్యతని అన్నారు. చందనను నరసాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజు ఫోన్ ద్వారా పరామర్శించారు. వైసిపి ప్రభుత్వంలో ఇటువంటి దుర్మార్గపు చర్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

టిడిపి కార్యాలయంపై దాడి గర్హనీయం

సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ

గన్నవరంలో టిడిపి కార్యాలయంపై దాడిని సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహరావు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, అయితే వ్యక్తిగత విమర్శలకు పోకుండా, అవి శృతిమించకుండా కొన్ని హద్దులు ఉండాలని పేర్కొన్నారు. సోమవారం జరిగిన సంఘటనలో అన్ని పరిధులను దాటి అధికారపక్షంగా ఉన్న వైసిపి ప్రతిపక్ష టిడిపి కార్యాలయంపైకి దాడికి తలపడటం గర్హనీయమని పేర్కొన్నారు. ప్రజాసామ్యంలో ఇది ఎవరూ అనుమతించకూడనిదని, ప్రజాతంత్రవాదులంతా ఈ దాడిని ఖండించాలని కోరారు. టిడిపి కార్యాలయంపై దాడి జరిగి 24 గంటలైనా ఇంతవరకు కేసు నమోదు చేసి, ఎవ్వరిని అరెస్టు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాయకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఈ ఘటనకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విలేకరిపై దాడిని ఖండించిన ఎపిడబ్ల్యుజెఎఫ్

టిడిపి కార్యాలయంపై దాడి నేపథ్యంలో ప్రజాశక్తి విలేకరి ఎన్.శ్రీనివాస్‌పై రాయితో దాడి చేసి గాయపర్చడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాస్, విజయవాడ అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు కె.సాంబశివరావు (కలిమిశ్రీ), ఎం.బి.నాథన్ ఖండించారు. విలేకరిపై దాడికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ఉప్పూ కారం మేమూ తింటున్నాం.. దమ్ముంటే గన్నవరం రా'.. బుద్ధా సవాల్‌పై వంశీ

టిడిపి నాయకుడు బుద్దా వెంకన్నకు దమ్ముంటే గన్నవరం రావాలని గన్నవరం ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ సవాల్ విసిరారు. మంగళవారం వంశీ మీడియాతో మాట్లాడుతూ బుద్దా వెంకన్న సవాల్‌కు స్పందించారు. "పొరుగూరుకు వెళ్లి ఎందుకు గొడవ పడతా.. ఏదైనా ఉంటే మీరే మా ఊరికి రండి' అంటూ ప్రతిసవాల్ విసిరారు. "ఎక్కడో విజయవాడలో కాదు.. దమ్ముంటే గన్నవరం రావాలి' అన్నారు. సోమవారం జరిగిన ఘటన సమయంలో తాను అక్కడ లేనని, ఉంటే అక్కడితో ఆగేది కాదని అన్నారు. నోటికొచ్చినట్లు సిటీలో మాట్లాడితే ఊరుకుంటారేమో గానీ గ్రామాల్లో ఊరుకోరని అన్నారు. 'ఉప్పు కారం మేము తింటున్నాం, ఏదన్నా అంటే మేం ఊరుకోము. నా కార్ డోర్ పట్టుకుని తిరిగినవాళ్లునాకే సవాల్ విసురుతున్నారు. కొడాలి నాని, నేను ఎవ్వరిని ఏమీ అనము. ఎవరైనా మమ్మల్ని అంటే ఊరుకోము. వేరే నియోజక వర్గాల నుండి ఇంపోర్టెడ్ లీడర్లను ఇక్కడికి తీసుకొని వచ్చారు.' అని వంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు నేతల సవాళ్లు, ఇటు పార్టీ శ్రేణుల అలజడి.. వెరసి గన్నవరాన్ని మరింత గరంగరంగా మార్చేశాయి.

దాడి హేయం : సిపిఐ

టిడిపి కార్యాలయంపై దాడి హేయమని సిపిఐ కృష్ణాజిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి.తాతయ్య పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. గన్నవరంలోని సిపిఐ కార్యాలయలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి, టిడిపి నాయకులు వ్యక్తిగత దూషణలే ఘర్షణకు దారితీశాయని పేర్కొన్నారు. వ్యక్తి గత దూషణ దిగి ఆస్తి నష్టం, ఇళ్లపై దాడులకు దిగడాన్ని ఖండిస్తునామని పేర్కొన్నారు. ఎన్నాడులేని విధంగా జరిగిన ఈ ఘటనతో గన్నవరం ప్రాంత ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం కల్పించాలని కోరారు. దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు పెద్దు వాడుదేవరవు, ముక్కమాల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
O.S. No. 288 of 2014

Between:
Koduru Aruna Sri (Died)
Koduru Kranthi Priya @
Maddala Kranthi Priya ..... Plaintiffs
And
Maddala Prasad (Died) and Others
... Defendants

To
1. Maddala Visranthamma, W/o. Late Maddala Prasad, R/o. 36-8-46/2, Nehru Nagar, Giripuram, Vijayawada-10. **(2nd Defendant)**
2. Maddala Sudhakar, S/o. Maddala Prasad, G-1,Kakatiya Apartment, Veterinary Colony, Vijayawada-8. **(3rd Defendant)**
3. Maddala Suresh, S/o. Maddala Prasad, Suresh Car Travels and Automobiles, Telaprolu, Vijayawada. **(4th Defendant)**
4. D. Sunitha, W/o. Vijay Kumar, D.No.36-846/2, Nehru Nagar, Giripuram, Vijayawada-10. **(5th Defendant)**

Please take notice that the Suit is filed for Recovery of Suit amount based on Promissory Note executed by 1St Defendant and the Hon'ble Court ordered Notice to all of you (Defendants 2 to 5) and posted the case to 09-03-2023 for your appearance. So all of you are here by directed to appear before the above Hon'ble Court on 09-03-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

T.Anjaneyulu,
Advocates,
Vijayawada-3.

Date of Adjournment: 09-03-2023.

మహారాజశ్రీ విజయవాడ VIII వ అదనపు జిల్లా జడ్జి కోర్టు: విజయవాడ
IA 1192/18 in AS 291/18

బిట్వీన్
టి. అరుణకుమారి .... పిటీషనర్
అండ్
డి.సావిత్రి,
డి.సుధీర్‌బాబు .... రెస్పాండెంట్స్

To,
R1: డొల్లా సావిత్రి, భర్త :(లేటు) జయశీలరావు, డోర్ నెం.747ఎఫ్, రైల్వేకాలనీ, రైల్వేస్టేషన్ వద్ద, విజయవాడ.
R2: డొల్లా సుధీర్ బాబు, తండ్రి :(లేటు) జయశీలరావు, డోర్ నెం.747ఎఫ్, రైల్వేకాలనీ, రైల్వేస్టేషన్ వద్ద, విజయవాడ.

విషయం : 8వ నెంబర్ జిల్లా కోర్టు విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం **IA 1192/18 in AS 291/18** లో రెస్పాండెంట్స్ నోటీసుల నిమిత్తం.

పై నెంబరు **IA 1192/18 in AS 291/18** లో మీకు అనేకసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తూ ఉండటంతో, కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ఈ పై నెంబరు **IA 1192/18** పిటీషన్ ది. 28-2-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-02-2023

కూరపాటి అనంత బాబు,
పొలిశెట్టి శాంతారామ్
అడ్వకేట్,
డోర్‌నెం.8-17-49, ఇస్మాయిల్ వీధి,
వించిపేట, విజయవాడ-1.
సెల్ : 98484 58237, 9866224410.

మహారాజశ్రీ విజయవాడ VIII వ అదనపు జిల్లా జడ్జి కోర్టు: విజయవాడ
ఎ.ఎస్. 291/18

బిట్వీన్
టి. అరుణకుమారి .... పిటీషనర్
అండ్
డి.సావిత్రి,
డి.సుధీర్‌బాబు .... రెస్పాండెంట్స్

To,
R1: డొల్లా సావిత్రి, భర్త :(లేటు) జయశీలరావు, డోర్ నెం.747ఎఫ్, రైల్వేకాలనీ, రైల్వేస్టేషన్ వద్ద, విజయవాడ.
R2: డొల్లా సుధీర్ బాబు, తండ్రి :(లేటు) జయశీలరావు, డోర్ నెం.747ఎఫ్, రైల్వేకాలనీ, రైల్వేస్టేషన్ వద్ద, విజయవాడ.

విషయం : 8వ నెంబర్ జిల్లా కోర్టు విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం ఎ.ఎస్. 291/18 లో రెస్పాండెంట్స్ నోటీసుల నిమిత్తం.

పై నెంబరు ఎ.ఎస్. 291/18 లో మీకు అనేకసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తూ ఉండటంతో, కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ఈ పై నెంబరు అప్పీల్ సూట్ ఎ.ఎస్. 291/18 ది. 28-2-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-02-2023

కూరపాటి అనంత బాబు,
పొలిశెట్టి శాంతారామ్
అడ్వకేట్,
డోర్‌నెం.8-17-49, ఇస్మాయిల్ వీధి,
వించిపేట, విజయవాడ-1.
సెల్ : 98484 58237, 9866224410.

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ.
ఓ.యస్. నెం. 1607/2022

బిట్వీన్ :
అలపర్తి జయశ్రీ ... వాది
మరియు
పునుకొల్లు శ్రీనివాసరావు ... ప్రతివాది

టు : ప్రతివాది :
పునుకొల్లు శ్రీనివాసరావు, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు, నివాసం: రెండు స్తంభాల సెంటర్ దగ్గర, వణుకూరు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం ది. 01-03-2023వ తేదీకి వాయిదా ఉన్నది. ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గాని మీ న్యాయవాది గారు గాని హాజరై మీ అభ్యంతరాలను తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

ఇట్లు

కె.వకుళాదేవి,
అడ్వకేట్,
డోర్ నెం. 5-20, వణుకూరు.
పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.
సెల్ : 93929 22017.

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ.
ఐ.ఎ. నెం. 710/2022 ఇన్
ఓ.యస్. నెం. 1607/2022

బిట్వీన్ :
అలపర్తి జయశ్రీ ... పిటీషనరు / వాది
మరియు
పునుకొల్లు శ్రీనివాసరావు ... రెస్పాండెంట్/ ప్రతివాది

టు : రెస్పాండెంట్ / ప్రతివాది :
పునుకొల్లు శ్రీనివాసరావు, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు, నివాసం: రెండు స్తంభాల సెంటర్ దగ్గర, వణుకూరు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 01-03-2023వ తేదీకి వాయిదా ఉన్నది. ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గాని మీ న్యాయవాది గారు గాని హాజరై మీ అభ్యంతరాలను తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

ఇట్లు

కె.వకుళాదేవి, అడ్వకేట్,
డోర్ నెం. 5-20, వణుకూరు.
పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.
సెల్ : 93929 22017.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్. 180/2012

బిట్వీన్ :
మెల్లబోయిన సంపూర్ణమ్మ ... వాది
అండ్
గొరిపర్తి సత్యనారాయణ మరియు ఇతరులు
...ప్రతివాదులు

టు
D16) కొలుసు ధనుంజయ్, S/o వీరరాజు, వయస్సు 48 సం॥లు, R/o D.No.6-40, బోదురి సెంటర్, ఆది వెంకమ్మతల్లి టెంపుల్ దగ్గర, R/o తక్కెళ్ళపాడు, గుంటూరుజిల్లా. D16

పై నెంబరు దావాలోని 16వ ప్రతివాదికి D16 కు దావా సమన్లు అమలు నిమిత్తం పై కోర్టులో ది. 7-03-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయి ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(బై కోర్టు ఆర్డర్)

గుడివాడ
21-2-2023
మెరుగుమాల శ్రీనివాసరావు,
అడ్వకేట్,
గుడివాడ.

టిడిపి నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి కార్యాలయంపై వైసిపి దాడి నేపథ్యంలో మంగళవారం చలో గన్నవరం కార్యక్రమానికి టిడిపి పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ముందస్తు అనుమతులు లేవనే చెబుతూ గన్నవరం వెళ్ళేందుకు సిద్దపడిన టిడిపి నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. కొందరిపై గృహ నిర్బంధం విధించారు. కలెక్టరేట్ (కష్ణా) : విమర్శలకు తట్టుకోలేక దాడులు చేయించిన గన్నవరం శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్

మచిలీపట్నంలో

ఉయ్యూరులో

బందరులో

రాజకీయాలకు పనికి రాదని కృష్ణా జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు విమర్శించారు. మనం భారతదేశంలో ఉన్నామా లేక నార్త్ కొరియాలో ఉన్నామా ? ఏంటి నియంత పరిపాలన,నియంత ధోరణి అసలు భారత రాజ్యాంగ అమలులో ఉందా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు ,నాయకులూ తదితరులు పాల్గొన్నారు గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై వైసీపీ రౌడీ మూకల దాడి దుర్మార్గమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ఖండించారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసు పై దాడి జరిగితే దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా మచిలీపట్నంలో తెలుగుదేశం పార్టీ నాయకులను గృహనిర్బంధంలో ఉండటం ఎంతవరకూ సబబు అని ప్రశ్నించారు. అక్రమ హౌస్ అరెస్ట్‌కు నిరసనగా కార్పొరేటర్లు, అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్ లతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, పివి.ఫణి కుమార్, అబ్దుల్ అజీమ్, షేక్ ఫిరోజ్, సుంకర యేసు, రాజులపాటి శ్రీనివాస్, కొమ్ము దుర్గారావు బాబా ప్రసాద్ ఇంటి ముందు పోలీసుల తీరును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. య్యూరు: తమ పార్టీ నాయకులు, కార్యాలయాలపై వైసీపీ దాడులు పెచ్చుమీరిపోతున్నా పట్టించుకోని పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. నగర పంచాయతీ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, మండల టిడిపి అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు, మాజీ చైర్మన్ ఖుద్దూస్, కూనపరెడ్డి వాసు ఆగ్రహం వ్యక్తంచేశారు. శాయిపురం సర్పంచ్ భాషా, జయదేవ్, అంజిబాబు, చిరంజీవి, రఫీ పాల్గొన్నారు. **గుడివాడ** : గన్నవరంలో జరిగిన ఘటన ఖండిస్తూ గన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులకు మద్దతు తెలిపినందుకు టిడిపి నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)ని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మంగళవారం స్థానిక భాస్కర్ దియొటర్‌లోని పిన్నమనేని బాబ్జిను 2టౌన్ సిఐ తులసీధర్ తన సిబ్బందితో హౌస్ అరెస్టు చేశారు. **గుడివాడ** : గన్నవరంలో టిడిప కార్యాలయంపై వైకాపా పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని వెనిగండ్ల పౌండేషన్ అధినేత ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఖండించారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున కార్యకర్తలతో నాయకులతో కలిసి గన్నవరం టిడిపి నాయకులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరి వెళ్ళారు. నందివాడ మండలం తుమపల్లి, శంకరంపాడు సర్పంచులు రాధకృష్ణ, కైలే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** పెనమలూరు మాజీ శాసనసభ్యుడు బోడే ప్రసాద్‌ను గన్నవరం పోలీసులు గత రాత్రి అరెస్టు చేసి 12 గంటల మధ్యన నాగాయలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అరెస్ట్ చేసి మూడు గంటల పాటు వివిధ ప్రాంతాలకు తిప్పుతూ తీసుకొచ్చారని బోడే ప్రసాద్ ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, కొల్లూరు వెంకటేశ్వరరావు తదితరులు పోలీస్‌స్టేషన్ ఎదుట బోడే ప్రసాద్‌ను విడుదల చేయాలని నినాదాలు చేశారు. 41ఏ కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై బోడే ప్రసాద్ ను విడుదల చేశారు. **గన్నవరం** :ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిలను ఆ పార్టీ సీనియర్ నేతలు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు యువత కార్యదర్శి మండాది రవీంద్ర పరామర్శించారు. భారీ బందోబస్తుతో పోలీసులు వారిని నివారించటంతో అక్కడే నిరసన వ్యక్తం చేశారు. బంటుమిల్లి : వైసిపి నాయకులు తమ పార్టీ అధినేత చంద్రబాబుపై దారుణ విమర్శలు, ఆరోపణలు చేస్తుండటం ఏమాత్రం తగదని టిడిపి పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ఖండించారు. బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ సెల్ కార్యదర్శి బొల్లా వెంకన్న, మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి నజీర్, డిసీ వైస్ చైర్మన్ గొడుగు వెంకటేశ్వరావు చౌరంపూడి ప్రెసిడెంట్ రేపు గోపాలకష్ణ బొర్ర కాశి చిన్న సింగంశెట్టి శీను భూపతి రమేష్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాద్ రత్నం ప్రసాదు భాజాని వంశి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంపై దాడి హేయమేన చర్య : సిపిఐ

ప్రజాశక్తి- గన్నవరం

వై సి పి కార్యకర్తలు టిడిపి పార్టీ కార్యాయంపై జరిపిన దాడిని సీపీఐ కృష్ణాజిల్లా ఇంచార్జి కార్యదర్శి టి.తాతయ్య తీవ్రంగా ఖండించారు. గన్నవరం సిపిఐ కార్యదర్శి పెద్దు వాడుదేవరవు,జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరవు,కార్య వర్గ సభ్యులు పెద్దు వెంకటరత్నం, కాట్రగడ్డ రామచంద్ర జోషి, లకట్టవరపు విజయరావు,బండారు లక్ష్మయ్య, సభ్యులు సామల విజయ్, రేమల్లి రాజేష్ పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో ఎంతోమేలు : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైందని పామర్రు ఎమ్మెల్యే

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కైలే అనిల్‌కుమార్

కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని లంకపల్లి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. కైలే అనిల్‌కుమార్ ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొడాలి రాంబాబు, గ్రామ సర్పంచ్ వేముల రత్నకుమారి, మారపాక మహేశ్వరరావు, కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, పాతూరి చంద్రపాల్, పెనుమత్స రమేష్, సీయోను తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపదతో ఆర్థిక అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల

కృషి విజ్ఞాన కేంద్రం, ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం వారు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి సహకారంతో మహిళలకు మత్స్య సంపద ఉత్పత్తులు తయారీపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.శ్రీలత మాట్లాడారు.మత్స్య శాస్త్రవేత్త జే.యశ్వంత్ కుమార్ చేపలు, రొయ్యల పచ్చడి, చేప కట్ లెట్స్, బాల్స్, చేప ఫింగర్స్, చేప మురుకులు, చేప రొయ్య సమోసా తయారీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మంజూవాణి, కష్ణవేణి, డాక్టర్ రేవతి, డాక్టర్ వెంకటలక్ష్మి, 30 మంది మహిళలు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల

మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో గ్రామ దేవత గంగానమ్మ 4వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాలంక మండలం చినకమ్మవారిపాలెం గ్రామం వాస్తవ్యులు కావూరి రాఘవరావు ఉమాదేవి దంపతులు, వారి కుమారుడు భార్గవ్ - సౌమ్య దంపతులు ఆధ్వర్యంలో రూ.40 వేలు విలువగల ంగారు పూతతో చేసిన మకర తోరణంను అమ్మవారికి బహుకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రావు, కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్, జి.శ్రీనివాస్, పి.రమేష్, రుత్వికుడు వీర రాఘవ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు.

గృహ నిర్మాణాలు వేగంగా జరగాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని పెదపారుపూడి ఎంపీడీవో టీ.సీతా మహాలక్ష్మి కోరారు. మంగళవారం వెంట్రప్రగడ సచివాలయం వద్ద జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పికట్ల ఆశా జ్యోతి , గ్రామ సచివాలయ ప్రత్యేకాధికారి, ఎఓ ఎంవి రమణారావు, పంచాయతీ కార్యదర్శి వి.సాగరరాణి, వెలుగు సిసి డిఎల్ మేరి, విఒఎ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో మాతృభాషా దినోత్సవం

కంకిపాడు : మాతభాషను అన్ని స్థాయిలలో అమలు చేయాలని, మాతభాషకు మించినది మరొకటి లేదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిబీళి ఉందని డాక్టర్ కె ఎల్ రావు విజ్ఞాన వేదిక నాయకులు కే నాంచారయ్య అన్నారు. మాతభాషా దినోత్సవం అలాగే,రెడ్ బుక్కు డే సందర్భంగా కంకిపాడు ఎంఎన్‌బిఅర్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం పుస్తకంలోనే కవితలను చదివి వినిపించారు. వి.శివ శంకర్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు ఎం శ్రీనివాసరావు , ఆర్ సుబ్బారావు, నరేష్ పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం

గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బదిలీ అయిన నేపథ్యంలో బుధవారం ఆయనకు వీడ్కోలు కార్యక్రమం జరగనుంది. అదే రోజు సాయంత్రం నూతన గవర్నర్‌కు స్వాగతం పలికే కార్యక్రమాల ఏర్పాట్లు మంగళవారం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ఎఎస్పీ రామాంజనేయులు, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, విమానాశ్రయం డైరెక్టర్ ఎన్.ఎల్.కే.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాషా

ఎఫ్ఆర్ఎస్‌ను ఉపసంహరించాలని ధర్నా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఉద్యోగాలు పోయే ముఖ ఆధారిత హాజరు (ఎపిఎఫ్అర్ఎస్) విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట మంగళవారం జరిగిన ధర్నాలో మున్సిపల్ ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పర్మినెంట్ సిబ్బందితో పాటు అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల పనికి సంబంధించిన హాజరు విధానంలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు ఉపసంహరించు కావాలని డిమాండ్ చేశారు. 2022 జూలై 11 నుండి 15 వ తేదీ వరకు జరిగిన సమ్మెకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖలలో, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు సంబంధించి ఇప్పటివరకు అమలులో ఉన్న హాజరు విధానం యండిఎస్ఆర్ఎస్ స్థానంలో కొత్త హాజరు విధానాన్ని ఎపిఎఫ్ఆర్ఎస్ జీవో 159 ప్రకారం 2023 జనవరి 16వ తేదీ నుండి అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ కొత్త విధానం సెల్ఫోన్లో స్వయంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశంలో నిలబడి ఫోటో తీసుకుని యాప్ ద్వారా హాజరు పంపించాలన్నారు. కార్మికుల్లో చదువు, సొంత స్మార్ట్ ఫోన్లు లేని వారు అత్యధికులు ఉన్నారన్నారు. తమ హాజరు తామే తీసుకుని పంపించాలన్న ప్రభుత్వం నిర్ణయం కార్మికులను వీధులపాలు చేయటమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలను ఉధతం చేయటంతో పాటు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులందరూ సన్నద్ధం కావాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియూ నాయకులు సంగంరెడ్డి కోటేశ్వరరావు, బల్లెమ్మ, సి హెచ్ జయరావు, ఏ ఐ సి టి యూ నాయకులు లింగం ఫిలిప్, సత్యనారాయణ, ఈశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకుందాం

ప్రజాశక్తి-విజయవాడ: మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంబివికె తెలుగు

విభాగం బాధ్యులు గిడుగు రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. తెలుగ భాషకు తన జీవితాన్ని అర్పించిన గిడుగు రామమూర్తి పంతులు, వాడుక భాషను ప్రజలందరికి అలవాటు చేసిన గురజాడ అప్పారావు చిత్రపటాలకు ప్రముఖ సాహితీ వేత్త, తెలుగు భాషా పండితులు గుమ్మా సాంబశివరావు, రచయితల సంఘం ఉపాధ్యక్షురాలు సత్యవతి, ఎంబివికె ట్రస్టు ఛైర్మన్ పి.మధు, కన్వీనర్ పి.మురళీకృష్ణ, ఇన్‌చార్జి బి.ఆర్.తులసీరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక బాధ్యులు గుండు నారాయణ, ఎంబివికె బాధ్యులు టి.క్రాంతి, అజయ్‌కుమార్, మహిళా విభాగం నాయకులు పి.విజయ, షార్ట్ ఫిలిం బాధ్యులు డి.వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కలిగిన ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్ కలరా హాస్పిటల్ ప్రాంతానికి చెందిన మాతంగి బార్గవ్, వించిపేటకు చెందిన కుప్పాల

ఠాగూర్ అలాగే ఓ బాలుడు (17) మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో గంజాయితో పట్టుబడ్డారు. ముగ్గురు కలిసి విశాఖపట్నం, పాడేరులో రెండేసి కేజీలు గంజాయి తీసుకొని రైలులో విజయవాడ రైల్వే అప్ యార్డ్ దగ్గరకు వచ్చారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ముగ్గురు నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. **ప్రజాశక్తి-సింగ్‌నగర్:** సుందరయ్య నగర్ కట్ట వద్ద పరిసర ప్రాంతాలలో తనిఖీ నిర్వహించగా మున్నంగి సురేష్, సయ్యద్ రసూల్, సోహెల్ వద్ద మూడు కిలోల గంజాయిని నున్న పోలీసులు స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు.

టిడిపి నేతలను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: గన్నవరం వెళ్లేందుకు బయలుదేరిన బుద్దా వెంకన్నను ఆయన ఇంటివద్ద వన్‌టౌన్ పోలీసులు

అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రోడ్డుపై వెంకన్న బైఠాయించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మీడియాతో మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు కర్రలు జెండాల కోసం వాడుతున్నామని, వైసీపీ కార్యకర్తలు విధ్వంసానికి వాడుతున్నారని విమర్శించారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** గన్నవరంకు బయల్దేరిన టిడిపి నాయకులను స్థానిక పార్టీ కార్యాలయం నుండి బయటకు వెళ్లనీయకుండా కంచికచర్ల పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. **ప్రజాశక్తి-తిరువూరు:** గన్నవరంలో టిడిపి కార్యాలయంపై జరిగిన దాడిని నిరసనగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరువూరు బోసుబోమ్మ సెంటర్‌లో మంగళవారం చేపట్టిన ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, టిడిపి పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని మహేష్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పట్టాభిని వెంటనే విడుదల చేయాలని, ఎమ్మెల్యే వంశీ, అతని అనుచరులపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** నెట్టెం శివరాం, శ్రీరామ్ ధనుంజయ (చినబాబు) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు.

అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు

డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ వర్సిటీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఈ నెల 23 నుండి మార్చి 3వ తేదీ వరకు బెంగుళూరులోని రీవా యూనివర్శిటీలో జరుగనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టును ఎంపికచేసినట్లు వర్శిటీ స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ డాక్టర్ ఇ.త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వర్శిటీ జట్టు వివరాలు తెలిపారు.

జి.శివనిరంజన్‌రెడ్డి (ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల), సిహెచ్. నితిక్, డి.నిఖిల్ (డాక్టర్ పిన్నమనేని సిద్దార్ద మెడికల్ కళాశాల), కె.ఎ.సాయి కిరణ్ (కర్నూలు మెడికల్ కళాశాల), పి.ధనుంజయ్ నాయుడు (ఆశ్రమ్ మెడికల్ కళాశాల), డి.అశ్వనాథ్ (నారాయణ మెడికల్ కళాశాల), షేక్ అహ్మద్ బాబుల్ (రంగరాయ మెడికల్ కళాశాల), పి.సునీల్‌కుమార్, షేక్ గంజే కుతుమ్ (జిఎస్ఎల్ మెడికల్ కళాశాల), ఎన్.నితిన్, పి.ఎన్.వి.కౌషిక్ (సిద్దార్ద మెడికల్ కళాశాల), జి.రాకేష్ చౌదరి (గ్రేట్ ఈస్ట్రన్ మెడికల్ స్కూల్స్), కె.ఆదిత్య (పిఇఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల), ఆర్.పూర్ణచందర్ (ఆంధ్రా మెడికల్ కళాశాల), టి.శివాజి

(గవర్నమెంట్ డెంటల్ కళాశాల - కడప), కె.వెంకట ఉదయ్ కుమార్ (ఎన్ఆర్ఐ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ) ఎంపికయ్యారు. జట్టుకు కోచ్‌గా తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రావణ, నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జె.శివాజీ బాబు మేనేజర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన జట్టును వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి అభినందించారు.

పాత పెన్షన్ కోసం ఐక్యంగా ఉద్యమించాలి

రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న రైల్వే కార్మికులు

ప్రజాశక్తి-విజయవాడ

న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని కోరుతూ ఎఐఆర్ఎఫ్-ఎస్‌సిఆర్ఎంయు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే కార్మికులు మంగళవారం స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు సంపూర్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. న్యూపెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్దరించేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, దీనికి సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు. పెన్షన్ అనేది బిక్ష కాదని, అది ఒక హక్కు అని, ఎన్నో పోరాటాల ద్వారా పెన్షన్‌ను కార్మికవర్గం సాధించుకుందని అన్నారు. అయితే ఈ నూతన పెన్షన్ విధానం వల్ల 2004 ఏప్రిల్ నుంచి ఉద్యోగాల్లో చేరిన వారికి నూతన పెన్షన్ స్కీమ్ ద్వారా పెన్షన్ పొందే హక్కు లేదని అన్నారు. పాతపెన్షన్ విధానం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని కోరారు. ఎస్‌సిఆర్ఎంయు డివిజనల్ ట్రెజరర్ శ్రీరామ్ గుప్తా మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి-మోడీ నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. కోట్లాది మంది ఉద్యోగుల, కార్మికుల శ్రమ ద్వారా సృష్టిస్తున్న సంపదను కార్పొరేట్ శక్తులకు అంబాని, ఆదాని వంటి వారికి వనరులన్నింటినీ ప్రయివేటీకరించి, కారు చౌకగా అమ్మేస్తుందని దుయ్యబట్టారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులన్నింటినీ హరిస్తుందని అన్నారు. అందులో భాగమే ఈ నూతన పెన్షన్ విధానమని అన్నారు. పాత పెన్షన్ పునరుద్దరణకు , రైల్వే ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా అన్ని ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాలతో ఐక్య ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఆర్ఎఫ్-ఎస్‌సిఆర్ఎంయు డివిజన్ సహాయ కార్యదర్శి డిఎస్ వర్మ,డివిజన్ ఉపాధ్యక్షురాలు ఎం లీల, దక్షిణ మధ్య రైల్వే జోన్ అధ్యక్షురాలు మారుతీ లక్ష్మీ, స్టేషన్ బ్రాంచ్ కార్యదర్శి షరీఫ్, రన్నింగ్ బ్రాంచ్ కోటేశ్వరరావు, క్రాంతి కుమార్ , అసిస్టెంట్ కార్యదర్శి వాసు, ఆపరేటింగ్ బ్రాంచ్ ఎస్ఆర్‌కె ప్రసాద్, మోహన్‌రావు (డిఆర్ఎం బ్రాంచ్) తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: వెలంపల్లి సాయి అవనిష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నాకౌట్ టీ-10 క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం మంగళవారం జరిగింది. పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ సహకారంతో పోలవరపు సత్తి ఆర్గనైజింగ్ చేసి, గత పది రోజులుగా జరుగుతున్న వెలంపల్లి సాయి అవనిష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నాకౌట్ టీ10 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్లో విజేతగా ట్రైకో-సిసి ఫైనల్‌లో గెలిచి కప్పు సొంతం చేసుకుంది. ఫైనల్ విజేతకు రూ. 25 వేలు మరియు మెమొంటోను, అలాగే రన్నరప్‌గా సత్తి-సిసికి రూ.15 వేలు మెమొంటోను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బక్షి -సిసికి చెందిన మనీకి రూ.5 వేలు మెమొంటోను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, రాయన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు.

కప్ అందుకున్న క్రికెట్ విజేతలతో ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్లు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ చదువుతో పాటు ఆట పాటల్లో కూడా యువత పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ నేతృత్వంలో ఈ పోటీలు జరగటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, పడిగపాటి చైతన్య రెడ్డి, ఇర్ఫాన్, మైలవరపు దుర్గారావు మరియు ఆర్గనైజర్లు దుర్గారావు, రామకష్ణ, రాము, సభ్యులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయండి

ప్రజాశక్తి-విజయవాడరూరల్: గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని విజయవాడ డివిజన్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పన్నుల వసూళ్లు 40 శాతం కూడా వసూలు కాలేదన్నారు. మంగళవారం నున్న గ్రామం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగిస్తున్న షాపుల యజమానుల నుండి జరిమానా పెనాల్టీలు వసూలు చేశారు. దోమల మందు పిచికారి చేసే కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇఒ రమణ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలి : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: రైతాంగానికి నీటిని వెంటనే విడుదల చేయాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. తక్కెళ్లపాడు గ్రామం కంచల మేజర్ కెనాల్ వద్ద మంగళవారం నీరు పారుదల లేక అధ్వాన్నంగా ఉన్న పంటలను టిడిపి నాయకులు పరిశీలించారు. రైతాంగానికి వెంటనే నీటిని విడుదల చేసి పంటలను, రైతన్నను ఆదుకోవాలని కోరారు. రైతులు,రైతు నాయకులు , స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తాము బీడు భూమిగా ఉన్న నందిగామ ను బంగారు భూమిగా మార్చామని, కాని స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు రైతుల బాధలు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, నెలకుదిటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎక్సెల్‌ప్లాంట్‌లో పనులు పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ

సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఎక్సెల్‌ప్లాంట్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ , అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఆవరణలో కాల్-ఆన్- ఇండస్ట్రీస్ వారి నిర్వహణలో చెత్త వేయింగ్ (వే బ్రిడ్జి) పని తీరును పర్యవేక్షించి టోల్ గేటు మాదిరిగా ఈ ప్రాంతంలో భూమ్ బ్యారియర్ (ఆర్ఎఫ్ఐడి రేడియో ప్రిక్వెన్సి) ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణరావు, ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

రెడ్ బుక్స్ డే

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: రెడ్‌బుక్స్ డే సందర్భంగా కొండపల్లి క్రాంతి కాన్వెంట్‌లో శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తక పరిచయ కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి అనిల్ డ్యానీ మాట్లాడుతూ మానవ మనుగడకు దిక్సూచిలా నిలిచే రచన మహాప్రస్థానం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, సిపిఎం పట్టణ కార్యదర్శి మహేష్ జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ల మురళీమోహన్, బాడిశ వెంకటేశ్వరరావు, కె నారాయణ, ఎస్‌కె బాషా, కే బేబీసరోజిని, రమణమ్మ, డేవిడ్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.